# కల... వల... ఇల...

"పెళ్ళంటే లాటరీ లాంటిది. మన అదృష్టాన్ని బట్టి జీవిత భాగస్వాములు దొరుకుతారు.' చదువుతున్న నవల్ని కోపంగా గది మూలకి విసిరేశాడు మన్మథరావు.

చింతాకు లాంటి తన కళ్ళని చికిలించి భర్త వంక చూసింది బుద్ధిమతి. అతను ఈజీచైర్‌లో పడుకుని కళ్ళు మూసుకుని కలలు రుద్దుకుంటున్నాడు. ఆమె తల్లి 'గొబ్బెమ్మ'లా చాప మధ్యలో కూర్చుని పాత చీరెలతో బొంత కుడుతున్నది.

'పెళ్ళిళ్ళు ఆ లోకంలోనే జరుగుతాయి. మనం కేవలం నిమిత్తమాత్రులం. మన నుదుట ఎలా రాసి ఉంటే అలాగే జరుగుతుంది.'

నిన్నాళ్ళ లేచి రేడియో గొంతు నొక్కేశాడు మన్మథరావు. ఆమె చుట్టూ కూర్చున్న పిల్ల గొబ్బెమ్మలాంటి నలుగురు పిల్లలు తండ్రి చేష్టలకి భయకంపితులైనారు. "ఏమిటండీ అలా ఉన్నారు? ఆ నవల్ని విసిరేశారు. రేడియో ఆపేశారు. ఒంట్లో బాగుండలేదా?" అంటూ యథాలాపంగా ప్రశ్నించింది బుద్ధిమతి.

"బాగానే ఉంది. నన్ను విసిగించకు" అంటూ మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు మన్మథరావు.

ముగ్గురు చెల్లెళ్ళ పెళ్ళి కోసం అతను ఇరవై వేలకి అమ్ముడు పోయాడు. అతన్ని కొనుక్కున్న బుద్ధిమతి పేరుకి తగ్గది. పెళ్ళైన మొదట్లో కొంచెం బొద్దుగా ఉన్నా నలుగురు పిల్లల తల్లైన తరవాత చిన్న గున్నఏనుగులా తయారయింది. ఆమె అలా లంబోదరిలా మారడమే అతని కిష్టం లేదు. ఆమె అంతకీ డైటింగ్, ఎక్సర్‌సైజ్ అంటూ చాలా హడావిడి చేస్తూనే ఉంది. కాని ప్రయోజనం శూన్యం.

భార్యని వెంట పెట్టుకుని ఎక్కడికైనా వెళ్ళాలంటే అతనికి భయం. దూరపుబంధువులకీ, స్నేహితులకీ ఆమెని తన భార్యగా పరిచయం చేయడానికి సిగ్గు పడేవాడు. ఆమెతో కలిసి రిక్షాలో ఎక్కడానికి జంకేవాడు. ఆటో వాడు అదనంగా రెండు రూపాయలు అడిగితే తన భార్య అవతారం చూసి అడిగాడని అభిమానపడేవాడు. ఒకసారి సతీ సమేతంగా పబ్లిక్ గార్డెన్‌కి వెళితే అక్కడ అతని స్నేహితుడు—"ఏమి టోయ్. పెద్దమ్మగారితో షికారుకి బయలుదేరావ్—మా సిస్టర్ రాలేదా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించేసరికి చిన్న రాళ్ళ గుట్టలా ఉన్న భార్యని చూస్తూ సిగ్గుతో చచ్చిపోయాడు.

ఇక ఈ జన్మలో తన భార్యతో కలిసి సినిమాలకీ, షికార్లకీ, మరెక్కడికీ వెళ్ళకూడదని నిశ్చయించుకున్నాడు మన్మథరావు. చెట్టా పట్టా లేసుకుని రోడ్డు మీద నడుస్తున్న జంటల్ని చూడగానే అతనికి కడుపులో దేవి నట్లయ్యేది.

తన జీవితంలో కనీసం ఒక్కసారైనా తీగె లాంటి అమ్మాయితో చెట్టా పట్టా లేసుకుని నవ్వుతూ తుళ్ళుతూ, సెలయేటిలా సాగుతూ రవీంద్రభారతిలో నాటకం చూసి, టాంక్‌బండ్ దగ్గర పూలు కొనుక్కుని, ఓపెన్ థియేటర్‌లో పాటలు పాడి, అన్నపూర్ణలో భోజనం చేసి, రామకృష్ణలో సినిమా చూసి.

మన్మథరావు కమ్మటి ఆలోచనలతో కలలు కంటూ కళ్ళు మూసుకున్నాడు.

• • •

ఆరడుగుల పొడవు. పొడుక్కి తగ్గ లావు. హాండ్‌సమ్‌గా, హుందాగా, స్మార్ట్‌గా ఉన్నాడతను. వైట్ డ్రెస్‌లో మిల మిల మెరిసే పోయేకత్తిలా ఉన్నాడు. అతను నాను కలిసి బొంబాయి వెళ్ళాలని శ్రీ కృష్ణదేవరాయ భాషానిలయంలో నవల చదువుతున్నారు. పెరకు రసం తాగి మాక్స్‌ముల్లర్ భవన్‌లో ఫోటో ఎగ్జిబిషన్ చూశారు. మహిళా దక్షిణ తాగి త్యాగరాయగానసభలో పిచ్చాపాటీ విన్నారు. "ఆహా! అధరములు నా చేతుల్లో ఒకటే" అంటూ అతను సుందరంగా తన చేతిని నొక్కాడు. ఆ స్పర్శతో ఆమె పరవశించి పోయింది.

"హేమా. హేమా. ఏమిటే ఆ మొద్దు నిద్రలే. ఇంటి నిండా మంచి ఊరంటారు. నేను బయటికి వెళుతున్నాను. రాత్రికి కొంచెం లేటుగా వస్తాను" అంటూ తనని తట్టి లేపుతున్న భర్త వంక చికాకుగా చూసింది హేమలత. అందమైన ఆమె కల కరిగిపోయింది.

చాకలి బాన లాంటి తన పొట్టకి బెల్ట్ బిగిస్తూ "మా సుందరం పార్టీ ఇస్తున్నాడు. కొంచెం లేటుగా వస్తా. నువ్వు వడ్డించు" అన్నాడు నారాయణరావు.

ఎమ్. హారా

కలలో కనబడిన అందమైన వ్యక్తిని, ఎప్పుడు చూసినా పెట్ పాట్లలా, కెబరే అంటూ తిరిగే అడవి మృగం లాంటి భర్తని పోల్చుకుని కుళ్ళి పోతున్నాది లత. బాగా డబ్బున్న వాడని కట్నం ఆశించడం లేదని, మురిసిపోయి తన నాన్న ఈ గోదు రోలెక్స్‌ని తన మెడకి బిగించాడు. ఒక అచ్చటా లేదు ముచ్చటా లేదు. పగలంతా కంపెనీ పని. రాత్రివేళ కెబరేలు. డ్రింకులు. అయినా అతనితో తానేం సుఖపడగలదు? అతను అచ్చోసిన ఆంబోతులాగా ఉంటాడు. తాను లేడిపిల్లలా ఉంటుంది.

తనకి కలలో కనబడిన అందమైన అనుభవం ఏ ఒక్క రోజైనా లభిస్తుందా? తన జీవితం ఇలా అడవి గాచిన వెన్నెలలా సాగిపోవలసిందేనా? అనేక రకాల ఆలోచనలతో ఆమె కన్నులు బరువెక్కాయి.

• • •

"నాకు కలలో కనబడిన అబ్బాయే."

"నాకు కలలో కనబడిన అమ్మాయే".

"అందమైన పర్సనాలిటీ. ఆ క్లీవ్, దర్పం. మగవాళ్ళల్లో కూడా ఇంత అందమైన వాళ్ళుంటారా?"

ఎంత చక్కగా వుంది. రోజా కలర్ నైలాక్స్ చీరలో మెరిసి పోతున్నది. లతలా సుకుమారంగా ఉంది."

"ఆ అమ్మాయితో ఒక క్షణం మాట్లాడితే చాలు నా జన్మ ధన్యమై పోతుంది. ఈ జీవితానికి అనుభవం చాలు."

"ఆ అమ్మాయితో కలిసి ఏడు అడుగులు వేస్తే చాలు. ఈ మధురానుభవాన్ని జీవితాంతం తలచుకుంటూ హాయిగా గడిపేస్తాను".

అది బస్ స్టాప్. ఆ స్వగతాలు మన్మథరావువి. హేమలతవి. వైర్యే సాహసే లక్ష్మీ అనుకుంటూ మన్మథరావు గొంతు సవరించుకుంటూ ఆమెని పలకరించాడు. "ఎక్స్‌క్యూజ్ మి. చిక్కడపల్లి వెళ్ళే బస్సు ఇక్కడే ఆగుతుందాండీ?"

"కనుచూపు మేర దూరంలో ఎక్కడైనా ఆగుతుంది" అంటూ కళ్ళతో నవ్వింది లత.

"మరిక్కడ ఈ స్టాప్ బోర్డులు ఎందుకు? పెట్టడం ఎందుకు?"

"బోర్డులు వాళ్ళ లెక్కల కోసం పెట్టారు. అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు తగిలించడానికి" అంటూ కిసుక్కున నవ్వింది లత. మల్లెపూలు కురిసినట్లనిపించింది రావుకి.

"మీరు చాలా తమాషాగా మాట్లాడుతున్నారు. మీది గుంటూరా" అంటూ ఆమెతో సంభాషణ పొడిగించాడు.

"సారీ. కాదండీ".

ఆమె జవాబుకి కొంచెం నొచ్చుకున్నాడు. అయినా తన పట్టుని సడలించకుండా" మిమ్మల్ని ఎక్కడో చూసినట్లు గుర్తు" అన్నాడు.

"గుంటూరులో చూసి ఉంటారు" ఆమె మొహం పై చిరు హాసం మెరిసింది. కొంటెతనం తొంగి చూసింది.

"మీది గుంటూరు కాదన్నారు".

"అప్పుడండి గుంటూరు వాడి కాదు. ఒకప్పుడు

మా ముత్తాతగారికి అగ్రహారాలు ఉండేవిట! నా కిప్పుడేం లేవు. ఆస్తులు లేవు. అప్పులు లేవు. టాక్సులు లేవు. కోర్టు వ్యవహారాలు లేవు. అయామ్ ఫ్రీ-బర్డ్''.

ఆమె సమాధానానికి అతనిలో ఏదో తెలీని ఆశ అంకురించింది! 'ఫ్రీబర్డ్' అని గొణుక్కుంటూ "మీరు చాలా అదృష్టవంతులు. నాకు టాక్సులు కట్టే ఉద్యోగం, ఆస్తి పాస్తి లున్నాయి. అయినా ఫరవాలేదు. ఆ వ్యవహారాలు చూసుకోవడానికి, గుమాస్తా లున్నారు. ఏదో హైద్రాబాద్ చూడాలని వచ్చి ఇలా బస్ స్టాప్‌లో ఇరుక్కుపోయాను. మీ రిక్కడే ఉంటున్నారండీ'' అంటూ అపాదభూతిలా ప్రశ్నించాడు.


"లేదండి. నే నిక్కడ ఉండటం లేదండి. బస్ కోసం నిలుచున్నాను''. పమిట చెంగుని నోటికి అడ్డం పెట్టుకుంది లత.

"ఇక్కడ దగ్గరలో ఏదైనా హోటలుందాండీ'' అంటూ అనూయుకంగా ప్రశ్నించాడు.

"కొనడానికా? కాఫీ తాగడానికా?''

ఆమె జవాబుకి ఖంగు తిన్నాడు రావు. ఇటువంటి కొంటె కోణంగితో ఒక్క గంట గడిపితే చాలు తన జీవితం సాఫల్యమవుతుంది.

"కాఫీ తాగుదామని. ప్రొవైడెడ్ మీరు కంపెనీ ఇస్తే'' అంటూ వల విసిరాడు రావు. ఆమె తెల్ల బోయింది. ఒకసారి అతని వంక నిశితంగా చూసి చిరునవ్వులు చిందిస్తూంది.



"విత్ ప్లెజర్''.

రూపాయి విలువ నది రూపాయలకి పెరిగిన నట్లు సంభాషిస్తూ ఇద్దరూ హోటల్లోకి వెళ్ళారు. అతను స్వీట్స్‌కి ఆర్డ రిచ్చాడు.

"మీ కేమైనా అర్జంట్ పను లున్నాయా?'' అంటూ మళ్ళీ ఆమెని మాటల్లోకి దించాడు. ఆమె స్వీట్ తింటూ అంది.

"ఏ పనులున్నా మీ ఆతిథ్యం స్వీకరించిన తరవాతే వెళతాను'' మాటల కోసం రెండు క్షణాల తడువు కున్నాడు రావు.

"నాకి సిటీ కొత్త. తల నెప్పిగా ఉంది. ఏదైనా సినిమాకి వెళదామని ఉంది. మీ రేం అనుకోక పోతే. మీ కేం అభ్యంతరం లేకపోతే'' అంటూ ఆగి పూరీలు తినసాగాడు.

"సినిమాకి రమ్మంటారు—అంతేనా?'' అంటూ అతని కళ్ళలోకి చూసింది లత. అవునన్నట్లు కళ్ళతో సంజ్ఞ చేశాడు రావు.

"అయితే నేను చెప్పిన సినిమాకి రావాలి. ఆ సినిమా వంద రోజులకి పైగా ఈ మూ ళ్ళో ఆడుతూంది...దానికి వెళ్దాం రండి.''

"స్వీట్ లవ్ సినిమానా?''

"మీరు చూశారా'' అంటూ కాఫీ కప్పు అందుకుంది లత.

మా వూ ళ్ళో చూశాను. దానికో కథ ఉంది లెండి'' అంటూ కాఫీ సిప్‌చేసి ఆరోజు ఏమీ తోచక ఆ సినిమాకి వెళ్ళాను. టికెట్ తీసుకుని హాల్లోకి వెళితే, గేట్‌కీపర్స్ ఎనిమిదిమంది, సీటు చూపించేవాళ్ళు అయిదుగురు, కాఫీ... బిస్కెట్లు వగైరాలు అమ్మేవాళ్ళు ముగ్గురు నాకుకనబడ్డారు. అంతలో బెల్ కొట్టారు. న్యూస్‌రీల్ వేశారు. ప్రేక్షకులు మినహాయించి మిగతా పదహారుమంది వెళ్ళిపోయారు. రెండువందల రోజులు నడుస్తున్న ఆ సినిమా కథ ఇది.''

"మీ ఒక్కళ్ళకోసం సినిమా వేశారా?''అంటూ అతను వేసిన జోక్‌కి ఫకాలున నవ్వింది. కాఫీ గొంతులో ఇముడక ఉక్కిరి బిక్కిరై వాంతి చేసుకున్నంత పనిచేస్తూ వాష్‌బేసిన్ దగ్గరకి పరిగెత్తింది, "వాట్ హాపెండ్...పొలమారిందా... వాట్ హాపెండ్'' అంటూ ఆదుర్దాగా ఆమెని అనుసరించాడు రావు. అంతవరకు వాళ్ళ సంభాషణ వినడానికి అమితంగా కుతూహలపడుతున్న హోటల్ జనాభా విస్తుపోయింది.

"కాఫీలో ఏదో పురుగుపడి ఉంటుంది. ఏమరు పాటుగా తాగిందేమో. వాంతి చేసుకుంటున్నది'' మసాల దోసె తింటున్న పెద్దమనిషి ఉవాచ.

ఇదిగో ప్రొప్రైటర్‌గారూ..కాఫీలో జల చరాలువేసినా ఫరవాలేదు గానీ భూచరాలు వేస్తే ఎలా సార్'' అంటూ కౌంటర్ దగ్గర ఎవరో సలహా ఇస్తున్నారు.

మీరిచ్చే యాభై పైసలకి కాఫీలో చేప పిల్లల్ని వేస్తే నేనింక జోలిలేకుండా అడుక్కోవలసి వస్తుంది'' అంటూ బంగారపు పళ్ళు బయట పెట్టాడు హోటల్ యజమాని.

"ఏముందండీ....ఏముందండీ'' అంటూ

ఆదుర్దా పడుతున్నాడు రావు హోటల్లోంచి బయటికి వస్తూ.

"నథింగ్ హాపెండ్. మీ జోక్ ఇంత హడావిడి చేసింది. కాఫీ తాగుతుంటే పొరబోయింది. అయామ్ క్వైట్ ఓ కే."

"అంతేనంటారా" అంటూ అనాలోచితంగా ఆమె భుజంపై చెయ్యి వేశాడు రావు.

ఇద్దరికీ కరంట్ షాక్ తగిలినట్లయింది.

సారీ" అంటూ తన అనాలోచిత చర్యకి నొచ్చుకున్నాడు రావు.

"సారీ కాదు...ఇది శారీ" అంటూ కిలకిల నవ్వేస్తూ అంది.

"కమాన్ లెట్ అజు గోటు పిక్చర్."

ఆమె చొరవకి అతను అతి తొందరగా ఆశ్చర్య పడ్డాడు. పడినవాడు తిరిగి లేచి ఆనందంతో ఛాతీని పెంచేశాడు.

తమ కలల్ని వలవేసి ఇలలో నిజం చేసుకుంటున్నందుకు ఇద్దరూ మురిసిపోతూ, కబుర్లు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ నడుస్తున్నారు.

రెండు టిక్కెట్లు తీసుకున్నాడు రావు. ఇంకా టైం ఉండటం వల్ల రోడ్డుమీదికి వచ్చారు ఇద్దరూ. చెరకు రసం తాగారు. కిళ్ళీలు వేసుకున్నారు. అంతలో టైం అయిపోయిందను కుంటూ గబగబా హాల్లోకి హుషారుగా వెళ్ళారు.

ఎంత తొందరగా హాల్లోకి వచ్చారో అంత తొందరగా ఆగిపోయారు. మన్మధరావు కలు

వటందుకు సాగలేదు. సీట్ల నెంబరు ఇంకోసారి పరిశీలించాడు. అతని వెనుక నిల్చున్న హేమలత ముఖం వివర్ణమయింది. వాళ్ళ వెనుకవాళ్ళు గోల చేయడంతో ఇక తప్పదని తన సీటు దగ్గరికి వెళ్ళాడు రావు. సింహాన్ని చూసిన చిల్లర జంతువులా వణికిపోతూ బుద్ధిమతి పక్కన కూర్చున్నాడు.

"మీరు సినిమాకి వచ్చారా? ఎందుకలా వణికి పోతారు? మళ్ళీ చలిజ్వరం వచ్చిందా? మీకెన్ని సార్లో చెప్పాను రక్త పరీక్ష చేయించుకోమని" అంటూ మర్మగర్భంగా అతనివంక చూసింది. అంతలో హేమలత తటపటాయిస్తూనే అతని పక్కసీట్లో ఒదిగి ఒదిగి కూర్చుంది.

"ఓ...యు హావ్ కమ్..గుడ్ గరల్... నీలో మార్పు వచ్చింది. కీప్ యిట్ అప్" అంటూ వినాయకరావు ఆమె చేతిపై చెయ్యి వేశాడు. భర్తతో ఎక్కడికైనా వెళ్ళడానికి ఇష్టపడని హేమలత సినిమాల్ని ద్వేషించేది. కాకిముక్కుకి దొండపండని, ఆ లంబోదరుడా సి భర్తని ఎవరైనా సానుభూతి వ్యక్తపరిస్తే ఉడికిపోయేది.

"ఆ...ఏమితోచక వచ్చాను...వచ్చాను" అంటూ మాటలకోసం తడుముకుంటున్నది లత.

"సినిమాకి వెళుతున్నట్లు నాకు చెప్పలేదేం" అంటూ నన్నసన్నగా గునిశాడు మన్మధరావు.

"మీరు నాకు చెప్పే సినిమాలు చూస్తున్నారా" అంటూ ఎదురుదెబ్బ కొట్టింది బుద్ధిమతి. కొండ చిలువ కదలక మెదలక స్థూలకాయంగా ఉంటే చలనంలేదని దగ్గరికి వెళితే గబుక్కున

మింగేసినట్లు చలిమిడి ముద్దలా ఉన్న బుద్ధిమతి సాచి లెంపకాయలు కొడుతున్నట్లు మాటల బాణాల్ని మన్మధరావుపై వదులుతుంది.

"మీరిటు కూర్చోండి. చంటిది అటు కూర్చుంటుంది. మీ పక్క కూర్చోడానికి ఆ అమ్మాయి తెగ ఇబ్బందిపడుతుంది"– అవమానపు అగ్నిలో మండిపోతున్నాడు రావు.

"మీ రిటు వస్తారా. నే నటు కూర్చుంటాను" అంటూ సన్నాయి నొక్కులు నొక్కింది లత.

"అక్కడే కూర్చో హేమా...వాటీజు దేర్ రాంగ్ ఇన్ ఇట్.' మొగుడు మెచ్చినదే పత్కాశ్రతం అంటూ బిగ్గరగా నవ్వాడు వినాయకరావు.

తనని ఏమాత్రం అనుమానించని భర్త విశాల హృదయానికి మనసులో నమస్సులు అర్పించింది హేమలత. తాను చాలా అదృష్టవంతురాలు. ఈ జీవితానికీ అదృష్టం చాలు.

అనవసరంగా అల్లరిపాలు కావడ మెందుకని భార్య సూటిపోటి మాటలకి వెరిచి తేలుకుట్టిన దొంగలా సీటు మారాడు మన్మధరావు.

హేమలత కురులలోని హేరాయిల్ పరిమళం అతనికి మత్తుగా గుర్తుకు వస్తూనే ఉంది. అతని హస్త స్పర్శ హేమకి గిలిగింతలు పెడుతూనే ఉంది.

వాళ్ళు జీవితాంతం భద్రపరుచుకునే మధురానుభవం అది ! ఇలలో వలలో పడిన కల అది !! వాళ్ళిద్దర్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది !!! వాళ్ళు కేవలం భావకులు!!!!

*

